# VRS ఆప్షన్ - ఉద్యోగులకు నష్టదాయకం

యాజమాన్యం మరియు ప్రభుత్వం కుట్రతో ఉద్యోగులకు భ్రమలు కల్పిస్తూ, BSNL నుండి లక్షమందిని వాలంటరీ రిటైర్‌మెంటు స్కీము ద్వారా తొలగించాలని ప్రయత్నాలు చేస్తుంది. సంవత్సర సర్వీసుకు **60** రోజులు, **30** రోజులు వేతనం ఏది తక్కువైతే దాన్ని చెల్లిస్తామని తద్వారా ఎక్కువ మొత్తాలు ఉద్యోగులకు వస్తాయని యాజమాన్యం భ్రమలు కల్పిస్తుంది. VRS ఆప్షన్ ఇచ్చిన ఉద్యోగులు భవిష్యత్తులో ఈ క్రింది నష్టాలను, కష్టాలను చవిచూడాల్సి ఉంటుందని సర్వేల ద్వారా తెలిసింది. గమనించగోర్తున్నాం.

**1)** మొదటిగా ఉద్యోగి "సోషల్ స్టేటస్" ను కోల్పోతాడు. అంటే సంఘంలో ప్రస్తుతం పొందుతున్న గౌరవ ప్రతిష్టలను వదులుకోవాల్సి ఉంటుంది.

**2)** VRS ద్వారా పొందే మొత్తాలకు, **33** శాతం ఇన్‌కంటాక్సు చెల్లించాలి. ఎందుకంటే, VRS ద్వారా చెల్లించు మొత్తాలు, పే అడ్వాన్సులు మాత్రమే, ఎక్స్‌గ్రేషియా కాదు అనేది గుర్తించాలి.

**3)** లక్షరూపాయలు, VRS మొత్తాల నుండి ప్రభుత్వం ప్రతి ఉద్యోగి నుండి **33%** IT రూపంలో అనగా **33** వేలు తిరిగి వెనక్కి తీసుకోబడుతుంది.

**4)** నేడు ప్రతి ఉద్యోగి సరాసరి **4** నుండి **8** లక్షల వరకు అప్పును కలిగి ఉన్నాడు. అవి బ్యాంకు, సొసైటీ లోన్లు, డిపార్టుమెంటు లోన్లు, ప్రవేటు అప్పులు వగైరాలు. అవి పోను VRS మొత్తాల నుండి, భార్యా బిడ్డలకు పంచాల్సి ఉంది. ఇక మిగిలేది ఉద్యోగికి, తాత్కాలిక ఆనందం.

**5)** ద్రవ్యోల్బణం రీత్యా, రాబోయే రోజులలో "జీవన ప్రమాణం" భారంగా మారనున్నది. తక్కువ పెన్షన్‌తో జీవనం దుర్లభం కావచ్చు.

**6)** **<u>అసలు సమస్య:</u>** VRS మొత్తాలను వెంటనే చెల్లించే పరిస్థితిలో BSNL లేదు అనేది గమనించాలి. చెల్లింపులు అనేవి, **6** నెలలు, ఒక సం॥ లేదా **2** సం॥లు వాయిదాలలో ఉండే అవకాశం ఉంది. కారణం - ప్రభుత్వం VRS అమలుకు కావాల్సిన, **21** వేల కోట్ల రూపాయలు, వడ్డీలేని ఋణంగా ఇచ్చే స్థితిలో లేదు. రిజర్వు బ్యాంకు ఆదేశాలను అనుసరించి టెలికాం కంపెనీలకు బ్యాంకులు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. ఇప్పటికే, **6900** కోట్లు అప్పు పొందిన "రిలయన్స్" కంపెనీ నష్టాల వలన తిరిగి చెల్లించలేని స్థితిలో ఉంది. BSNL **21** వేల కోట్లు బ్యాంకు రుణం పొంది, సాలీనా **2,400** కోట్లు వడ్డీ రూపంలో చెల్లించే పరిస్థితిలో లేదు.

**7)** ఒకసారి VRS కు ఆప్షన్ ఇచ్చిన ఉద్యోగి, తిరిగి వెనక్కి తీసుకొనే అవకాశం లేదు. అదే ఫైనల్.

**8)** DOT నుండి BSNL లోనికి అబ్జార్వ్ అయ్యే సమయంలో MOC మరియు మంత్రిత్వ సంఘంతో NFTE కుదుర్చుకున్న వ్రాతపూర్వక అగ్రిమెంటు ప్రకారంగా, సంస్థను ప్రవేటికరిస్తే, DOT కి తిరిగి వెళ్ళే అవకాశం ఉంది. VRS ఉద్యోగి, ఈ అవకాశాన్ని కోల్పోతాడు.

**9)** VRS ఆప్షన్ ఇచ్చిన ఉద్యోగి, తన ఉద్యోగ భద్రతకు ముప్పుకొనితెచ్చుకొన్నట్లే అవుతుంది. VRS ద్వారా ఉద్యోగం కోల్పోయిన ఉద్యోగికి మరే ఇతర సంస్థలలో ఉద్యోగం పొందే అవకాశం లేదు.

10) VRS అమలు పర్చిన కోల్ ఇండియా, బ్యాంకులు, MTNL తదితర రంగాలలోని VRS తీసుకున్న ఉద్యోగుల జీవన పరిస్థితులపై సర్వే చేయగా, వారు సంతృప్తికర ఆర్థిక జీవనాన్ని సాగించటం లేదని రుజువైనది.

11) VRS ఆప్షన్ ఇచ్చిన ఉద్యోగి, "జుడీషియరీ రైట్" ను కోల్పోయి, ID యాక్టు రక్షణ నుండి వైదొలగినట్లే!

12) BSNL సంస్థ, కేంద్ర ప్రభుత్వ ఎంటర్‌ప్రైజెష్ కావున, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే, ప్రస్తుతం ఉన్న విధానాన్ని మార్పుచేస్తూ ప్రతి సంవత్సరం బోనస్‌ను పొందే అవకాశం ఉంది. VRS ఉద్యోగి దీన్ని జారవిడచుకోవటం అవుతుంది.

13) సరాసరి 52 సం॥లు ఉన్న ఉద్యోగి, రిటైర్‌మెంటు 60 సం॥లకు అయితే, 8 వార్షిక ఇంక్రిమెంట్లు కనీసం ఒక NEPP పే అప్‌గ్రడేషన్ పొందటం ద్వారా, ఎక్కువ వేతనంతో, ఎక్కువ పెన్షన్‌ను పొందగలడు.

14) ఉద్యోగులకున్న ఉద్యోగ భద్రతను హరించే కుట్రలోని భాగమే. VRS – అనేది గుర్తించాలి

## VRS ఆప్షన్ ఇవ్వకపోతే – CRS వస్తుందా

ఈ భయం ఉద్యోగులలో ఉంది. ఇది నిబద్ధత లేని పుకార్లు వలన కలుగుతుంది. DOT నుండి BSNL లో విలీనం సమయంలో NFTE యూనియన్ MOC తో పొందిన వ్రాతపూర్వక అగ్రిమెంటు వలన ప్రతి ఉద్యోగి, ఉద్యోగ భద్రతను పొంది ఉన్నాడు. న్యాయపరమైన / రాజ్యాంగపరమైన హక్కును పొంది ఉన్నాడు.

- ఆర్టికల్ 309 ప్రకారంగా, ప్రభుత్వ అనుమతి లేనిదే, ఏ ఒక్క ఉద్యోగిని ఉద్యోగం నుండి టెర్మినేట్ చేసే అధికారం BSNL యాజమాన్యానికి లేదు.
- ID యాక్టు సెక్షన్–25N ప్రకారంగా ప్రతి ఉద్యోగి, ఉద్యోగ రక్షణను కల్గి ఉన్నాడు.
- ఒక ఉద్యోగికి వరుసగా మూడు సం॥లు "బిలో యావరేజి" ఎంట్రీలు C-R లు వ్రాస్తేనే, అట్టి వార్ని 3 నెలలు నోటీసు ద్వారా తొలగించవచ్చు. కాని, 3 సం॥లు వరుసగా, అట్టి C/R ఎంట్రీలు వ్రాసే మానవత్వం లేని అధికారి ఉంటాడా?

కావున BSNL లో కంపల్సరీ రిటైర్ మెంటుకు ఆస్కారం లేదు. నిబద్ధత లేని భయాలు అక్కరలేదు.

**BSNL Needs Us - We Needs BSNL**
**Don't Fall on Trap of Govt.**
**Oppose VRS - Proposal in BSNL**

**NFTE - BSNL**
**AP Circle**